# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 18, మే 2024 | 8 పేజీలు


## పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి




2లో...

- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాలు పూర్తి చేయాలి
- 20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి
- ధరణి ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి
- పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.



2 లో..

## ధాన్యం కేంద్రాల్లో దళారుల పాగ

- కొలనూర్ సింగిల్‌విండో కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యక్తుల కంటాలు
- రైతులను నిండా ముంచుతున్న దళారులు
- నెలల తరబడి కేంద్రాల్లో ధాన్యం నిల్వలు
- నిబంధనలకు విరుద్ధంగా కేంద్రంలో కొనుగోళ్లు
- అటు వైపు కన్నెత్తి చూడని అధికారులు

కోనరావుపేట,ప్రభాతవార్త: అరుగాలం రైతులు శ్రమించి పండించిన పంట దళారుల పాలవుతోంది. గిట్టుబాటు ధర కల్పిస్తామని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించాలని అధికారులు, పాలకులు చెప్పిన మాటలు నమ్మిన రైతన్న కేంద్రాలకు ధాన్యంను తరలించారు.

## యథేచ్ఛగా చెరువులు, కుంటలు కబ్జా

- మట్టితో నింపి నిర్మాణాలు చేపట్టడం
- ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా పనులు
- వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు వచ్చే అవకాశాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చెరువులు,కుంటలు కబ్జాకు గురవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో కొందరు వ్యాపారులు, భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, చెరువులు, కుంటలు నాళాల పక్కనే భూములను కొనుగోలు చేయడం శిఖం భూమి, ఎఫ్‌టిఎల్, లెవెల్ దాటి రాత్రికి రాత్రి టిప్పర్లలో లారీలలో ట్రాక్టర్లలో మట్టిపోయడం, నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2లో...



## లక్ష్యాల సాధనకు కృషి చేయాలి




- అమర్ నగర్ సమ్మర్ క్యాంప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్‌లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను పరిశీలించి, వేసవి సెలవుల్లో ఆట, పాటలతోపాటు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నామని, వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

2 లో..

## అకాల వర్షాలతో రైతులకు తప్పని తిప్పలు



4 లో..

రుద్రంగి, మే 17, ప్రభాతవార్త: అకాల వర్షాలతో ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం పేరుకుపోయి ఓ దిక్కు రైతు బాధపడుతుంటే మరోవైపు అకాల వర్షాలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

# యథేచ్ఛగా చెరువులు, కుంటలు కబ్జా

మొదటి పేజి తరువాయి..





జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీలతో పాటు మండల కేంద్రాలలో, గ్రామాలలో పట్టణాల్లోని వివిధ ప్రదేశాలలో గల తూములు, చెరువులు, కుంటలు నాళాలు కొందరు రియల్టర్లు, భూకబ్జాదారులు, వ్యాపారులు, వారి వారి స్వలాభం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం పెంపొందించడం కొరకు చెరువులను, కుంటలను, నాళాలను కబ్జా చేస్తూ గుట్టలను ధ్వంసం చేస్తూ దొంగ చాటుగా పోస్తూ కబ్జాకు గురి చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజాంబాద్ రోడ్డు, ధర్మపురి రోడ్డు, గొల్లపల్లి రోడ్డుతో పాటు కరీంనగర్ రోడ్డు ప్రాంతాలల్లో ఉన్న చింతకుంట చెరువు కండ్లపల్లి చెరువు మోతె చెరువుతో పాటు అనేక చెరువు కుంటలతో పాటు నాళాలను మట్టితో నింపుతూ ఆయా ప్రాంతాలలో నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం చెరువు కుంటల పక్కనే ఉన్న శిఖం భూములలో పంట పండించుకోవచ్చు. వాడుకోవచ్చు కానీ ఆ ప్రాంతంలో ఎలాంటి మట్టి పోసి చెరువును పూడ్చివేయడం పాడు చేయడం గాని నిర్మాణాలు చేపట్టడం కానీ చేయరాదు. కానీ నిబంధనలను వ్యతిరేకంగా అనేక ప్రాంతాలలో లారీలు ట్రాక్టర్లతో రాత్రికి రాత్రి మట్టిని తరలించి కబ్జాలు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టలు బోర్లు తవ్వి మట్టిని తరలించడం చెరువులు కుంటలు నాలాలను నింపడంతో జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోయి త్రాగడానికి నీరు పంటలకు సాగునీరు లేని పరిస్థితి ఏర్పడింది. నాలుగు రోజుల క్రితం జగిత్యాలలోని కండ్లపల్లి చెరువులో రిలియన్స్ పెట్రోల్ పంప్ ప్రాంతాల్లో చెరువులో, నాలాలను కొందరు ఆక్రమించి మట్టిని పోయడం జరిగింది. దీనిపై స్థానిక గంగ పుత్రులు అధికారులకు పిర్యాదు చేయడంతో దీనిపై స్పందించి వచ్చిన అధికారులు వచ్చి చూసి వెళ్లడం జరిగింది కానీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని జగిత్యాల పట్టణ గంగపుత్రులు పేర్కొంటున్నారు. ఇలాంటివి చెరువులు, కుంటలు నాళాలు చాలా కబ్జాకు గురి అవుతున్నాయి. అదికారుల స్పందన మాత్రం కరువు అయిందని పలువురుపేర్కొంటున్నారు. వర్షాకాలంలో వర్షాలతో వరదలు వచ్చే అవకాశం ఉన్నదని వరద నీరు ఎక్కువ రావడంతో రోడ్లపైకి ఇళ్లలోకి నీరు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా బూకబ్జాదారులు రియల్టర్లు, చెరువుల్లో కుంటలు, నాళాలలో మట్టిని పోస్తూ చెరువులను కబ్జా చేస్తే వర్షాకాలంలో పడిన వర్షం నీరు చెరువులోకి వెళ్లకుండా కాలనీలోకి రోడ్లపైకి, ఊర్లోకి వచ్చి ఊర్లను సముద్రం తలపించేలా చేసే అవకాశం ఉందని ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకముందే అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులు, కుంటలు, నాళాలు కబ్జాకు గురి కాకుండా చూడాలని శిఖం భూమిలో మట్టి పోయకుండా నిర్మాణాలు చెపట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రజలు వేడుకుంటున్నారు.

### చెరువులు కుంటలు నాళాలు కబ్జాతో ఇళ్లలోకి నీరు వస్తాయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి

**కల్లూరు నవీన్, జగిత్యాల జిల్లా**



చెరువులు, కుంటలు, మురుగు కాల్వాలు కూడా కబ్జా చేసి, వాడుకోవడం ఇల్లు కడితే నీరు ఇండ్లలోకి రోడ్లపైకి కాలనీలలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. నాళాలకు అనుకోని ఉన్న లేఔట్ లకు పర్మిషన్ ఇస్తున్నారు. అధికారులు పాలకులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఆ తప్పును మరింత మంది చేసేలా అవకాశాలు ఇస్తున్నారు. వర్షాకాలంలో పడిన వర్షం నీరు చెరువులు నిండే వరకు ఉపయోగపడకుండా వర్షపు నీరు చెరువులు నిండకుండా మట్టిని పోసి చెరువులు ఉప్పొంగే వరకు చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెరువులను నాలాలను కుంటలను డ్రైనేజిలను కబ్జాకు గురవకుండా వాటిని వెంటనే గుర్తించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

# ధాన్యం కేంద్రాల్లో దళారుల పాగ

మొదటి పేజి తరువాయి..

నెలల తరబడి కేంద్రాల్లో ధాన్యం రాశులు నిల్వ ఉండడం, అధికారులు తూకం వేయకపోవడం, ఆకాల వర్షాలతో ధాన్యమంతా తడిచి, ముద్దయి, మొల్కలు రావడంతో రైతన్న నష్టపోతున్నాడు. కేంద్రాల్లో తూకం వేయాల్సిన ధాన్యంను అటు వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అంతేకాకుండా కృత్రిమ లారీల కొరత చూపించి, రైతులను నిత్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఐకేపి, సింగిల్‌విండోల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లు కేంద్రాల్లో రైతులు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, వర్షం కురిస్తే, ధాన్యం కప్పేందుకు టార్ఫలిన్‌లు కూడా సరఫరా చేయకపోవడంతో రైతులు వర్షాల నుంచి ధాన్యంను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు రైతుల అవకాశాన్ని ఆసరాగా చేసుకోని ఏకంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తూకాలు వేస్తున్నారు. ఇదంతా మండలంలో నిత్యకృత్యమైనప్పటికి అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. కానీ ప్రతి సారి కేంద్రాల్లో ప్రారంభ సమయాల్లో మాత్రం దళారులకు ధాన్యం విక్రయించవద్దనీ, ప్రభుత్వమే మద్ధతు ధర కల్పింస్తుందనీ హామీలు ఇచ్చే నాయకులు, అధికారులు రైతులు కష్టాలు పడుతుంటే మాత్రం అటువైపు కూడా రావడం మానేశారు. దీంతో దళారులు నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కొనుగోళు కేంద్రాల్లోనే ధాన్యంను కొనగోళ్లు చేస్తున్నారు. కోనరావుపేట మండలం మంగళ్లపల్లి, కొండాపూర్, మర్తన్‌పేట, గిరిజన





తండాల్లో దళారులు ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు. కానీ మంగళ్లపల్లి గ్రామంలో మాత్రం కొలనూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోళు కేంద్రంలోనే బోయినపల్లి మండలం కొరెం గ్రామానికి చెందిన వ్యాపారి ధాన్యం కొనుగోళు చేపట్టారు. కొనుగోళు చేసిన ధాన్యంకు కేవలం క్వింటాళ్లకు రూ.1900 నుంచి రూ.1950 మాత్రమే చెల్లిస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. మద్ధతు ధర కోసమని కేంద్రానికి వస్తే, నెలల తరబడి తూకం వేయకపోవడంతో పాటు వానలకు ధాన్యమంతా మొల్కలు రావడంతో దళారులను ఆశ్రయించడం జరిగిందనీ, ప్రభుత్వమే సకాలంలో ధాన్యం కొనుగోళు చేపడితే, తాము దళారి వద్దకు వెళ్లకపోదుమని రైతులు వాపోతున్నారు. అధికారుల నిర్వహంతోనే దళారుల చేతుల్లో మోస పోవడం జరుగుతుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే రైతులంతా వరి కోత మిషన్లతో పంటను తీసిన సమయంలోనే నేరుగా రైస్‌మిల్లులకు తరలించారు. ఉన్న కొద్ది పాటి ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడంతో ఇలా రైతులు దళారులను ఆశ్రయించే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ఏకంగా ధాన్యం కొనుగోళు కేంద్రాల్లో దళారులు తూకం వేయడం మాత్రం నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారు. అలాంటి వారి పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోని, రైతులకు మద్ధతు ధర కల్పించేలా పాటు పడాల్సిన అవసరం ఏంతైనా ఉంది.



# లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

మొదటి పేజి తరువాయి..

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్‌లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను పరిశీలించి, వేసవి సెలవుల్లో ఆట, పాటలతోపాటు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నామని, వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమ్మర్ క్యాంప్‌లోని విద్యార్థులతో ముచ్చటిస్తూ పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు. విద్యార్థుల తమ సందర్భంగా వారు తమ లక్ష్యాలను జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు మనం అనుసరించాల్సిన వ్యూహాలను తెలుసుకోవలని, దానికి అనుగుణంగా మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలల్లో టాయిలెట్లు, ఇతర వసతులు ఉండేలా పర్యవేక్షించచాలని రెగ్యూలర్‌గా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, సమ్మర్ క్యాంప్ వాలంటీర్ మితేష్ సింగ్, సమ్మర్ క్యాంప్ పిల్లలు, వారి తల్లిదండ్రులు తదితరులున్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి..



శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి ధరఖాస్తులు దాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్‌లు ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని సిఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని పాఠశాలలను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆలోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తిచేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాదాన్యత క్రమంలో పూర్తిచేయాలని సిఎస్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పెయింట్ వేయాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కానీ పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సిఎస్ సూచించారు. మరో 3 రోజుల్లో మిగిలిన జిల్లాలకు యూనిఫాం బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. కుట్టు మిషన్లలో అనుబవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యునిఫాం కుట్టే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. ధరణి పెండింగ్ ధరఖాస్తులపరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 1.15 వేల ధరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. మే చివరి నాటికి ధరణి పెండింగ్ ధరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి ధరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యూలర్‌గా తహశీల్దార్లులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన దాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోత విదించడానికి వీలు లేదని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులతో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక జత యునిఫాం పాఠశాలలు ప్రారంభం నాటికి సిద్దంగా ఉంచాలని అన్నారు. దాన్యం సేకరణలో భాగంగా తడిసిన దాన్యం ఉండకుండా ఎప్పటికప్పుడు తరలించాలని అన్నారు. ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకొని ఆన్‌లైన్‌లో ఆప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు దివాకర్, పి.రాంబాబు ఆర్డీవోలు పి.మధుసూదన్, ఆనంద్‌కుమార్, శ్రీనివాస్, డిఆర్డీవో సంపత్‌రావు, డిఈవో జగన్మోహన్‌రెడ్డి డిసిఎస్‌వో వెంకటేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హాతిరామ్, ఈఈలు రహమాన్, నారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు అధైర్య పడవద్దు

-- ప్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** రైతులు ఎవరు అధైర్య పడవద్దని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేములవాడ రూరల్ మండలం అనుపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటికే ప్యాక్స్ పరిధిలో దాదాపు కొనుగోలు పూర్తయిందని, ఇప్పుడు కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు. ఇప్పటి వరకు సుమారుగా 25 లారీల పైనే ధాన్యం బస్తాలు వెళ్ళాయని తెలిపారు. కొందరు వ్యక్తులు కావాలని ధాన్యం కొనుగోలు పై రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా కొనడం జరుగుతుందని,



రైతులు ఎవరు కూడా అధైర్య పడకుండా ఉండాలని అన్నారు. ప్రతిపక్షాలు కొనుగోలు విషయాల్లో రాజకీయాలు చేస్తున్నారని, అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు. డిసిఒ బుద్ధ నాయక్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, ప్రతి గింజ కొంటామని అన్నారు.

# దుబాయ్ పర్యటనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు



**చందుర్తి, ప్రభాతవార్త.** వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వల్ప విరామం నిమిత్తం శుక్రవారం దుబాయ్ పర్యటనకు వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం నాలుగు మాసాలుగా నియోజక వర్గంలో బిజీగా ఉన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇక్కడి ఎన్ఆర్ఐల కోరిక మేరకు దుబాయ్‌కి వెళ్లారు. వారం రోజుల పాటు ఎమ్మెల్యే దుబాయ్‌లో పర్యటించనున్నట్లు వారు తెలిపారు. దుబాయ్ వెళ్లిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు చందుర్తి మండల ఎన్ఆర్ఐలు మోతే బాబు, కటుకం రవి, బొల్లి కుమార్, ఆకుల గగన్, గోలి తిరుపతి, ఊరడి మధు, అదరవేని రాజేష్ తదితరులు ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికారు. దుబాయ్ దేశ పరిస్థితులను ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు వివరించినట్లు ఎన్ఆర్ఐ మోతే బాబు తెలిపారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజ్జన్న

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య పెంపకం తల్లి తాటికొండ లక్ష్మి శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఆమె అంత్యక్రియలకు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు సాయిరి మహేందర్, మెరుగు యాదగిరి, మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, బోడకుంట రాజన్న, కాంగ్రెస్ నాయకులు విజేందర్ రెడ్డి, బైరి రవి, పడాల రాజు రెడ్డి, రజనీకాంత్, నోముల ప్రేమ్ సాగర్ రెడ్డి, కుంచం మల్లయ్య, పరిష రమేష్, స్థానిక నాయకులు ఉన్నారు.

# గోమాత సేవలో సిద్దార్థ విద్యాసంస్థల అధినేత

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్, చొప్పదండి పట్టణాలలోని సిద్దార్థవిద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి గోమాతకు సేవలను అందించారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని అర్చకులు ఆశీర్వచనాలను అందజేసిన అనంతరం ఆయన ఆలయంలో ఉన్న గోమాత వద్దకు వెళ్లి పూజ కార్యక్రమాలను నిర్వహించి గోమాతకు ఆహారాన్ని అందించి దర్శనం చేసుకున్నారు. గోమాత దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. జ్ఞాన సరస్వతి మాత ఆశీర్వచనంతో మంచి ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు.



# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-- ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్



**బోయినిపల్లి, ప్రభాత వార్త:** ఉరుములు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా బయటకు వెళ్ళవద్దని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షం పడుతున్న సమయంలో చెట్లకు కిందకు గాని, విద్యుత్ తీగల కింద, పోల్స్ పట్టుకోవడం లాంటి చర్యలు చేయకూడదని పేర్కొన్నారు. గురువారం కురిసిన వర్షానికి పిడుగులు పడడంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. కాగా వాగులు, చెరువులు, కుంటలు నిండుకుండల ఉంటాయని, ఆ ప్రాంతాలలోకి ఎవరు వెళ్ళకూడదని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సాయం కోసం 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని కురుమ సామాజిక వర్గం పోచమ్మ బోనాలను సామూహికంగా ఘనంగా నిర్వహించుకున్నారు. సాయంత్రం ఇంటింటికి బోనాన్ని మహిళలు నెత్తిన ఎత్తుకుని పురవీధుల గుండా శోభాయాత్రగా పోచమ్మ గుడికి చేరుకుని పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా బోనాలను పసుపు, కుంకుమ వేపాకులతో అలంకరింపజేసి అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజన్నల ప్రణీత రాజు, కురుమ సామాజిక వర్గం సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాను చనిపోయి.... మరో ఇద్దరి అంధులకు చూపు

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల గ్రామానికి చెందిన నేత్రదాత తాటికొండ లక్ష్మి (85) మృతి చెందగా ఆమె నేత్రాలను దానం చేసి మరో ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించింది. నేత్రదానానికి ముందుకు వచ్చిన కుమారుడు చీకట్ల మొండయ్య భార్య అనసూయ, మనమళ్ళు, మనవరాళ్ళు కార్యక్రమాన్ని జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కుటుంబం దు:ఖంలో ఉండి కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు నింపిన వీరికి నేత్రదాన కార్యక్రమానికి సహకరించిన టి.కార్తీక్ ( కానిస్టేబుల్), శ్రీమన్నారాయణ లను నేత్ర సేకరణ చేసిన ఎల్‌విపి సతీష్ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ మిత్రులు క్యాతం మల్లేశం, కొండ్ర వేణు, సతీష్ వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ మీడియా కార్యదర్శి కెవెన్ వాసు లను అభినందించారు.

# నేరాలు-దారుణాలు



## గంజాయి నిందితుడి కోసం పోలీసుల గాలింపు



**చందుర్తి, ప్రభాతవార్త.** చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో గత 15 రోజుల క్రితం పట్టుబడ్డ గంజాయి నిందితుడు చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి పరారు కాగా పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన దాసరి రత్న విలాస్ అనే యువకుడు గత కొద్ది రోజుల నుంచి పలు గ్రామాల్లో గంజాయిని రవాణా చేస్తున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు అతని కోసం సోదాలు చేపట్టగా, మర్రిగడ్డ గ్రామంలో 15 రోజుల క్రితం పోలీసులకు చిక్కాడు. విచారణ నిమిత్తం చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఉంచగా, మల మూత్ర విసర్జన నిమిత్తం రాత్రి బయటకు వెళ్లి అక్కడి నుంచి స్టేషన్ గోడ దూకి పరారయ్యాడు. నిందితుడు పరారు కాగా, నిందితుని కోసం పోలీసులు గాలింపు చర్యలను చేపడుతున్నారు. రత్న విలాస్‌తో టచ్‌లో ఉన్న కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను విచారించగా, రత్న విలాస్ ముంబైకి పరారైనట్లు తెలిసింది. నిందితుడి కోసం పోలీసులు ముంబైకి కూడా వెళ్లినట్లు తెలిసింది.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్



**చందుర్తి, ప్రభాతవార్త.** ఉరుములు, మెరుపులు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా చందుర్తి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వర్షం పడుతున్న సమయంలో రైతులు, ఎవరూ కూడా చెట్ల కిందకు, బయటకు వెళ్లవద్దని సూచించారు. చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని అన్నారు. గురువారం ఆకస్మాత్తుగా పిడుగులు పడటంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని, వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరూ కూడా బయటకు వెళ్లవద్దని సూచించారు. ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీద పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

# ఘనంగా ఆరాదన గురుపూజ మహోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331 ఆరాదన గురుపూజ మహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయం పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం గోవిందామాంబా సమేతంగా మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పూజ కార్యక్రమాలను నిర్వహించి హోమాన్ని నిర్వహించారు. మద్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వహణ కమిటి విశ్వబ్రాహ్మణ కులబాందువులు పట్టణప్రముఖులు పాల్గొన్నారు.




**పత్రికా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మహమ్మద్ అమీర్ అలీ తండ్రి మహమ్మద్ గౌస్ పాషా, ఇంటి నెం. 2-3- 105 చింతలవాడ, పెద్దపల్లి గారు తన యొక్క 2 పేరును మహమ్మద్ అమీర్ పాషా తండ్రి మహమ్మద్ గౌస్ పాషా నుండి మహమ్మద్ అమీర్ అలీ తండ్రి మహమ్మద్ గౌస్ పాషాగా మార్చుకొనుటకు దరఖాస్తు సమర్పించినారు. కావున ఇట్టి విషయంలో ఎవరికైనా అభ్యంతరము ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) రోజులలోపు ఈ దిగువ సంతకము చేసిన అధికారి ఎదుట సంబంధిత ఆధార పత్రములతో హాజరు కాగలరు. లేనిచో ఇట్టి విషయములో నిబంధనల ప్రకారం తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది.

**తహశీల్దార్, పెద్దపల్లి**

# జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన తెలంగాణ ఎన్జీవోల సంఘం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను ఉద్యోగుల జెఎసి టిఎన్‌జీవోస్ యూనియన్ నాయకులు శుక్రవారంమర్యాదపూర్వకంగా కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో కలిశారు. పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించినందుకు కలెక్టర్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఉద్యోగులకు సంబంధించి అన్ని మౌలిక వసతులు దగ్గరుండి పర్యవేక్షించారని, ప్రజలకు కూడా ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించచడం జరిగిందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఉత్సాహంగా ఎన్నికల విధుల్లో పాల్గొన్నారని, ఈ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులందర్ని కూడా కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులందరికీ ఒక నెల వేతనాన్ని ఇవ్వాలనికోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అధ్యక్షులు, ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ బొంకూరి శంకర్,



ఉపాధ్యక్షులు కొమురయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేందర్ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు సురేష్, అర్బన్ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాజేష్, కార్యవర్గ సభ్యులు రత్నం తదితరులున్నారు.

# 42వ డివిజన్‌లో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాట్లు

### - ప్రారంభించిన కార్పొరేటర్, ఎడిఈ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్ మేదరిబస్తీలో రెండు నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, టిఎన్ఎన్‌పిడిసిఎల్ ఎడిఈ అడిచర్ల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి లో వోల్టేజీ విద్యుత్ కారణంగా డివిజన్ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకుపోగా, ఆయన విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో రెండు నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారని తెలిపారు. సమస్యను తెలియజేయగానే స్పందించి, అధికారులకు ఆదేశాలు ఇచ్చి పరిష్కరించిన ఎమ్మెల్యేకు, విద్యుత్ శాఖ అధికారులకు ఈ సందర్భంగా డివిజన్ ప్రజల పక్షాన కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధికారులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఈ సంపత్, లైన్మెన్ రాచకట్ల శ్రీనివాస్, డివిజన్ ప్రజలు ములుమూరి శంకర్, గట్ల రమేష్, చెన్నోజు నారాయణ,



కృష్ణమాచారి, బ్రహ్మం, శ్రీనివాస్, స్వరాజ్యం, కనకయ్య, రాజయ్య, సమ్మయ్య, సాయి, మహేందర్, రమేష్, మొగిలి, గట్టయ్య, ట్రాన్స్‌కో సిబ్బంది మౌలానా, జహీర్, కలీం, హరిచర్ల రాజేశం తదితరులున్నారు.

# అగ్నికి ఆహుతి అయిన ఈత వనం

**భీమారం,ప్రభాతవార్త :** భీమారం మండల కేంద్రంలోని భీమారం గౌడ కులస్తులకు హరితహారం కింద గత ప్రభుత్వం తరపున వచ్చిన మూడు వేల ఈత చెట్లను గౌడ కులస్తుల సొంత భూమి ఐదు ఎకరాల్లో ఈత చెట్లు నాటడం జరిగింది.గత కొన్ని సంవత్సరాల నుంచి వాటిని ఎంతో కష్టపడి పెంచి పోషించడం జరుగుతుంది.అందులో దాదాపు తొమ్మిది వందల చెట్లు కల్లు గీయడానికి అనుకూలంగా ఉన్నాయి.ఈ తొమ్మిది వందల ఈత చెట్లను కల్లు గీసుకుంటూ జీవనోపాది పొందుతున్నారు. ప్రమాదవశాత్తు శుక్రవారం రోజున నిప్పు అనుకొని 5 ఎకరాల విస్తీర్ణంలో గల మూడు వేల ఈత చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి.ఆ ఈత చెట్ల మీదనే బతుకుదెరువు ఆధారపడి ఉన్న గౌడ కులస్తులు రోడ్డున పడ్డారు.ప్రభుత్వం తరపున గౌడ కులస్తులను ఆదుకోవాలని కోరడం జరిగింది.



# ప్రమాదబరితంగా తొగరుమామిడికుంట కాలువ బ్రిడ్జి

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణం నుండి తొగరుమామిడికుంటకు వెళ్లే దారిలో ఉన్న కాలువ బ్రిడ్జి ప్రమాదబరితంగా మారింది. గత కొన్నేండ్లుగా ఈ బ్రిడ్జి పునరుద్దరణ పనులు చెపట్టడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యాన్ని చాటుకుంటున్నారు. ఈ బ్రిడ్జికి ఇరువైపుల రేలింగ్ పూర్తిగా దెబ్బతినడంతో ద్విచ్ఛక్రవాహనాలతో పాటు, బారీ వాహనాలు దానిపై నుండి వెళ్లాలంటే జంకుతున్నారు. తొగరుమామిడికుంట నుండి ప్రజలు నిత్యం చొప్పదండి పట్టణానికి వస్తూంటారు. అదేవిధంగా తొగరుమామిడికుంటలో రైస్‌మిల్లు ఉండడంతో బారీ వాహనాల సైతం అదే బ్రిడ్జి నుండి రావల్సి వస్తుంది. పూర్తిగా దెబ్బతిని ప్రమాదబరితంగా ఉన్న స్థానిక ప్రజా ప్రతినిదులు గాని, అధికారులు గాని, పట్టించుకోవడం లేదని పట్టణవాసులు అరోపిస్తున్నారు తక్షణమే నూతన బ్రిడ్జిని నిర్మించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తొగరుమామిడికుంట ప్రజలు కోరుతున్నారు.



# వర్షపు నీటిని తొలగించిన పారిశుద్ధ్య సిబ్బంది

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** వర్షాలతో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా నిలిచి పోయిన వర్షపు నీటిని పారిశుద్ధ్య సిబ్బంది శుక్రవారం తొలగించారు. మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి కురిసిన వర్షం కారణంగా రోడ్లపై వర్షం నీరు చేరినందున ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పారిశద్ధ్య సిబ్బంది నిలిచిన వర్షపు బురద నీటిని జేసీబీ సాయంతో తొలగించారు. జేసీబీతో కచ్చనాలు తీయించి మురికి కాలువలలోకి పంపడం జరిగింది. మెయిన్ డ్రెయినేజీలో కూడుకు పోయిన మురికి తీయించి మురికి నీరు పోయిలా చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ముజీబ్, నిజాం, నర్సయ్యలు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో రైతులకు తప్పని తిప్పలు





మొదటి పేజి తరువాయి...

నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం పేరుకుపోయి ఓ దిక్కు రైతు భాదపడుతుంటే మరోవైపు అకాల వర్షాలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అకాల వర్షం కురువడంతో కల్లాల్లో ధాన్యం తడిచిపోయింది. తూకం వేసిన సంచులు సైతం తడచి వర్షం రైతులను ఇబ్బంది పాలుచేసింది. ధాన్యం తుడవకుండా ఉండడానికి రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మ్యాచర్‌కు వచ్చి పది రోజులు దాటిన ధాన్యం తూకం వేయడంలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ధాన్యం తూకం వేగవంతం చేయాలని కోరుతున్నారు.

# రైతులు ఎవరూ అధైర్యపడవద్దు

### - ఎమ్మెల్యే విజ్జన్న - ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే



**ఓదెల, ప్రభాత వార్త:** ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు అధైర్యపడవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో ఐకెపి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయ రమణ రావు సందర్శించి అకాల వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించిన అనంతరం లారీల కొరత లేకుండా చూడాలని, అలాగే వడ్లను మ్యాచర్ చూసి ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని, వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని, ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ఢిల్లీ శంకర్, కుంచం మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి, కాంగ్రెస్ నాయకులు దొడ్డే శంకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి రూ.25 వేలు విరాళం అందించిన ప్రభుత్వ విప్

**ధర్మపురి,ప్రభాతవార్త :** పోటీ పరీక్షల కోసం కొందరు విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయంలో చదువుకుంటుండగా వారి చదువుకు సౌకర్యంగా ఉండేలా ఫర్నిచర్ కొనుగోలు కోసం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రూ.25 వేలు విరాళంగా అందించారు.ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కొందరు విద్యార్థులు పోటీ పరీక్షలకు అప్లై చేశారు.దాంతో ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రంథాలయంలో ప్రిపేర్ అవుతున్నారు.సదరు విద్యార్థులు ఫర్నిచర్ కొనుగోలు కోసం సాయ ం చేయాలని లక్ష్మణ్‌ను సంప్రదించగా స్పందించిన ఆయన రూ.25 వేలు విరాళం అందించగా వాటిని తమ పార్టీకి చెందిన కార్యకర్తలు సదరు విద్యార్థులకు అందించారు.



# పోలీస్ సిబ్బంది పిల్లలకు సమ్మర్ క్యాంపు ప్రారంభం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని జాన్ విల్సన్ ఓపెన్ ఎయిర్ థియేటర్ నందు పోలీస్ సిబ్బంది పిల్లలకు వేసవి సెలవుల సందర్భంగా సమ్మర్ క్యాంపును శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ప్రారంభించారు. ఈ క్యాంపు రెండు వారాలపాటు కొనసాగుతుందన్నారు. ఈ క్యాంపులో భాగంగా పిల్లలకు డ్రాయింగ్, పెయింటింగ్, డాన్స్, సింగింగ్, అథ్లెటిక్స్, కరాటే, ఫుట్ బాల్, క్రికెట్ వంటి వాటిల్లో శిక్షణ ఇప్పించనున్నామన్నారు. దానికి గాను సుశిక్షితులైన టీచర్లను, కోచ్‌లను నియమించామన్నారు. పిల్లలకు చదువులతో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యతనిచ్చేలా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. ఆటల వలన మానసికోల్లాసమే కాకుండా శారీరక ధృడత్వంతో పాటు ఆత్మవిశ్వాసమూ పెంపొందుతుందన్నారు. పిల్లలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఏ.లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు సురేష్(అడ్మిన్), శ్రీధర్ రెడ్డి(వెల్ఫేర్)లతో పాటు టీచర్లు, కోచ్‌లు పాల్గొన్నారు.



## అనుపురంలో రోడ్డెక్కిన రైతన్నలు

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని వేములవాడ అర్బన్ మండలం అనుపురం ప్రధాన రహదారిపై రైతులు ఆందోళన చేపట్టారు. రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచర్ వచ్చి 15 రోజులు గడుస్తున్న ఇప్పటికి లారీలు రావట్లేదని, వెంటనే సంబంధిత అధికారులు లారీలను పంపించాలని రైతులు కోరారు. సంఘటన స్థలానికి చేరుకున్న టౌన్ సిఐ వీర ప్రసాద్ రైతులతో మాట్లాడారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామనడంతో రైతులు ధర్నా విరమించుకున్నారు. అనంతరం అనుపురం వద్ద కొనుగోలు కేంద్రాన్ని డిసిఓ పరిశీలించారు. పది రోజుల్లో ధాన్యాన్ని పూర్తిగా తరలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.



## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతాంగం తీవ్ర నష్టం
- రైతుల పంట నష్ట పరిహారం లేదు - రుణమాఫీ లేదు-విత్తనాల సబ్సిడీల నిలిపివేత
- ప్రతిపక్షాలు బాధ్యతతో వ్యవహరించాలి - ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బిజెపికి కుదువ పెట్టిండ్రు
- నిజాంబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నిజాంబాద్ పార్లమెంట్ ఎన్నిక పద్మవ్యూహమని ఇక్కడ గట్టి పోటీ ఉంటుందని తెలిసి కూడా పోటీ చేశానని గెలిస్తే అరుజనుడిని అవుతా ఓడితే అబిమన్యుడిని అవుతానని నిజాంబాద్ నుండి ఓడినా,గెలిచినా చరిత్రలో నిలిచిపోతానని పేర్కొన్నారు.నిజాంబాద్ సిట్టింగ్ ఎంపి బిజెపిదేనని తెలిసి రాజకీయంగా జన్మనిచ్చిన జగిత్యాల ప్రజలకు సేవచేయాలనే తపనతో నిజాంబాద్ నుంచి పోటీచేశానని టఫ్ ఉన్నప్పటికీ అందరి ఆశీర్వాదంతో గెలుస్తానని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని,మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని,ద్యానం తూకంలో కోత లేకుండా సేకరిస్తున్నామని అన్నారు.రైతులను విస్మరించిన బిఆర్ఎస్ పార్టీ రైతు దీక్ష చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని జీవన్‌రెడ్డి విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని నిలువరించేందుకే బిఆర్ఎస్ బిజెపికి అమ్ముడు పోయిందని ఆరోపించారు.బిఆర్ఎస్ పాలనలో వరి వేస్తే ఉరే అని సన్న రకం వరిని మాత్రమే కొంటామని చెప్పి,చెరువుల్లో తూములు బందు చేసి రైతులను ఇబ్బంది పెట్టి,ఐదేళ్లు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయలేదని అన్నారు.ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే గిట్టుబాటు దర రూ.3000 చేస్తామని స్పష్టం చేశారు.రైతులకు అండగా నిలిచేందుకు రైతు భరోసా అమలు చేశామని,ప్రభుత్వం అప్పు తీసుకువచ్చి అయినా రైతు రుణ మాఫీ చేస్తామని అన్నారు.ఈ ఏడాది అదనంగా లక్ష మెట్రిక్ టన్నుల దాన్యం సేకరించామని అన్నారు.తడిసిన దాన్యం కూడా సేకరించేలా చర్యలు చేపడుతున్నామని,రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును బిఆర్ఎస్ జీర్ణించుకోలేక ఉనికి కాపాడుకోవడానికి దీక్షలు చేస్తున్నారని అన్నారు.బిజెపికి సిద్ధాంతం లేదని,కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయం చేయడం మినహా బిజెపి పాలిత రాష్ట్రాల్లోఎక్కడైనా ఉచిత విద్యుత్,బోనస్ ఇస్తుందా మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నదా అని జీవన్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుందని భారతదేశ అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీ అని జీవన్‌రెడ్డి అన్నారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్,దుర్గయ్య,జున్ను రాజేంధర్,చిట్ల అంజన్న, జితేందర్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మరమత్తులు, విద్యుత్ పనులు ఈ నెల 31 వరకు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- ఆదర్శ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, అల్మాస్‌పూర్ గ్రామాల ఆదర్శ పాఠశాలలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌళికక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ నెల 31 వరకు పాఠశాలల్లో మరమ్మత్తు పనులు, ఎలక్ట్రిషియన్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ అన్ని పనులు ఈ నెల 31లోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమీ, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ గీతా, ఇంజనీరింగ్ అధికారులు అశోక్ రావు, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, ప్రవీణ్‌లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ విఓలు పాల్గొన్నారు.





# కరీంనగర్ వార్త

## సకాలంలో పాఠశాలల్లో మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌తో వీడియో సమావేశం నిర్వహించి, సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్‌లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతి కుమారి మాటా ్లడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్‌లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, తాగునీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లుల చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి.గంగయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిలా ్ల సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లలకు తరలించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లపై అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్‌లా4ల్‌తో కలిసి జిల్లా అధికారులు ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,39,209 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడంజరిగిందని, 2,37,760 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లలకు తరలించామని, 1449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సెంటర్లలో బ్యాలన్స్ ఉందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల దృష్టా ్య ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను త్వరితగతిన రైస్ మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు తదితరులున్నారు.

## పారదర్శకంగా విత్తనాల విక్రయం చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - విత్తన, ఎరువుల డీలర్ల అవగాహన కార్యక్రమంలో కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పారదర్శకంగా విత్తనాల విక్రయం ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత విత్తన, ఎరువుల డీలర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాబోయే వానాకాలం విత్తన విక్రయ ప్రక్రియ, నకిలీ విత్తనాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లాలోని విత్తన డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విత్తనాల లేబుల్స్, కలర్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే విత్తనాలు అమ్మాలని, గ్రామంలో విత్తనాలు విక్రయిస్తే నేరమని, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఎసిపి మాట్లాడుతూ నాణ్యమైన పంటలను పండించడానికి డీలర్ల పాత్ర ఎంతో ముఖ్యమంత్రి, చట్టాలకు భయపడే కాదు రైతుల విషయంలో తప్పు చేస్తే మనస్సాక్షి కూడా హెచ్చరిస్తుందని అన్నారు. జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీతోపాటు మండల స్థాయిలోస్టేషన్ హౌస్ ఆఫీసర్స్, మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎసిపి కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డి.ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, డీలర్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులున్నారు.

# ఎండపల్లి మండలం తహశీల్దార్‌కి వినతి పత్రం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం తహశీల్దార్‌కు శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు ఎండపల్లి మండల శాఖ తరపున ఎమ్మార్వోకు వడ్లు కొనాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ క్రమంలో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు మాట్లాడుతూ గత 40 రోజులు నుండి ఐకెపి కేంద్రంలో పోసిన వడ్లను కొనుగోలు చేయడం లేదు.తప్ప తాలు అని కోత పెడుతున్నారు.తూకం వేసిన బస్తాలు కూడా లారీ దొరకడం లేదని కాలయాపన చేస్తున్నారని,అకాల వర్షాల వలన రైతన్నలు,నష్టపోతున్నారని చెప్పడం జరిగింది.రైతు లేనిదే రాజ్యం లేదని సామెత తప్ప నిజ జీవితంలో రైతు సమస్యలను



పట్టించుకునే అధికారులు,నాయకులు లేరని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రావు హనుమంతరావు,ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు,ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్‌గౌడ్,మంచికట్ల రవి,ఉపాద్యాక్షులు గోపణవేని గంగచలం యాదవ్,జిల్లా దళిత మోర్చా ఉపాద్యాక్షులు దుర్గం రమేష్,బిజెవైయం అధ్యక్షులు జక్కుల సాగర్‌యాదవ్,కిసాన్ మోర్చా అధ్యక్షులు కొయ్యడ రజినికాంత్,ఓబిసి మోర్చా అధ్యక్షులు దివాకర్ గౌడ్,కోశాధికారి పోచంపల్లి శ్రీధర్,మండల కార్యదర్శులు పొన్నం కిరణ్‌గౌడ్,కొదురుపాక అశోక్,జిల్లా నాయకులు బండి రవీంధర్,శక్తి కేంద్రం ఇంచార్జీ మేడిపల్లి రామాంజనేయులు,బూత్ అధ్యక్షులు మెరుగు తిరుపతి,నాయకులు తిరుమల ప్రమోద్, అల్లంల సంజీవ్,గంగుల సత్తన్న పాల్గొన్నారు.

## నేరెళ్ల గ్రామంలో చోరీ

### నగలు,నగదు అపహరణ

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలం,నేరెళ్ల గ్రామంలో గురువారం రాత్రి ఇరువురి ఇండ్లలో గుర్తు తెలియని దుండగులు చొరబడి నగలు నగదు ఎత్తుకెళ్లారు.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేరెళ్ల గ్రామానికి చెందిన కనికరపు మహేష్,కనికరపు మహేష్ ఇరువురు సొంత అన్నదమ్ములు కాగా వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఒకే ఇంట్లో నివాసముంటున్నారు.గురువారం రాత్రి నరేష్ మహేష్ తమ కుటుంబ సభ్యులందరూ తమ ఇంటిలోని హాల్‌లో నిద్రిస్తుండగా వీరి తల్లి ఇంటి ముందు గల ఆవరణలో పడుకుంది.వీరి తల్లి ఇంటి ముందు పడుకోవడంతో డోర్ లాక్ చేయలేదు.వీరందరూ నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు గుట్టు చప్పుడు కాకుండా ఇంటిలోకి చొరబడి మహేష్‌కు చెందిన బీరువా నుండి రూ.2.35 లక్షల నగదు,నరేష్‌కు చెందిన బీరువా నుండి తులం నర బంగారు నగలు ఎత్తుకెళ్లారు.అలాగే వీరి ఇంటి సమీపంలో ఉన్న కాసారపు రాజ్‌గౌడ్ ఇంట్లోకి సైతం చొరబడి అర తులం బంగారం నగలు,25 తులాల వెండి ఆభరణాలు,రూ.5 వేలు నగదును దొంగలించారు.బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు.

## ఖాతాదారుల సొమ్ము కాజేసిన పోస్టుమాస్టర్

### గొల్లపల్లి మండల చిల్వాకోడూర్ బ్రాంచీలో ఘటన

### లక్షల రూపాయలు సొంతానికి వాడుకున్నట్లు సమాచారం

### ఆందోళన చెందుతున్న ఖాతాదారులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

పోస్టాఫీసులో ఖాతాదారులు దాచుకున్న సొమ్మును గుట్టుచప్పుడు కాకుండా బ్రాంచీ పోస్టుమాస్టర్ మాయం చేసిన ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్‌లో వెలుగులోకి వచ్చింది. ఉన్నతాదికారులు ఆయనను సస్పెండ్ చేసి విచారణ చేపట్టినట్లు సమాచారం.చిల్వాకోడూర్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ పోచయ్య గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు.గ్రామంలోని పేద,మద్య తరగతి కుటుంబాలకు చెందిన పలువురు పోస్టాపీసు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు.సేవింగ్ ఖాతాదారులు,పిక్స్‌డ్ డిపాజిట్,బ్రాంచీ పోస్టుమాస్టర్‌కు డబ్బులు చెల్లిస్తున్నారు.ఖాతాదారులు డబ్బు డిపాజిట్ చేసినట్లు పాస్‌బుక్‌లో రాసిస్తున్నా అతడు ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా సొంత అవసరాలకు వాడుకున్నట్లు బాధితులు ఆరోపణలు చేస్తున్నారు.

**ఆలస్యంగా వెలుగులోకి....**

ఇటీవల గ్రామానికి చెందిన కొందరు ఖాతాదారులు అనుమానం వచ్చి గొల్లపల్లి పోస్టాఫీసులో తమ ఖాతా వివరాలు చెక్ చేసుకోగా కొద్ది నెలలుగా ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని తేలడంతో అప్రమత్తమైన ఖాతాదారులు గ్రామంలో బ్రాంచ్ పోస్టుమాస్టర్‌ను నిలదీశారు.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు ఖాతాదారుల ఖాతా పాస్‌బుక్‌లను తీసుకెళ్లి విచారణ చేస్తున్నట్లు తెలిసింది.తాము జమ చేసిన సొమ్ముపై గ్రామంలో ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు.

## అకాల వర్షాలతో తడిసిన దాన్యపు కుప్పలు రైతుల పాలిట కన్నీటి చుక్కలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగత్యాల బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో వరి కోతలు మొదలయినా నుండి ఇప్పటి వరకు వడ్ల సెంటర్లలో దాన్యం రైస్ మిల్లర్లకు వెళ్లకుండా పడిగాపులు కాస్తున్నాయని రైతులు కంగారు పడుతున్నారు.గురువారం కురిసిన వర్షానికి దాన్యం బస్తాలు,దాన్యం కుప్పలు తడిసిపోయాయని రైతులు బాధపడుతున్నారు.రానున్న రోజుల్లో బారీ వర్ష సూచనలు ఉన్నందున సాద్యమైనంత తొందరగా కొనుగోల్లు పూర్తిచేసి దాన్యాన్ని లారీలను తెప్పించి రైస్ మిల్లర్లకు తీసుకెళ్లేలా పైఅధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## బేస్‌బాల్ అంతర్జాతీయ పోటీలో వెంగళాపూర్ వాసి ప్రతిభ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామానికి చెందిన కొంద్ర సుమిత్‌రెడ్డి బేస్‌బాల్ అంతర్జాతీయ పోటీలు నేపాల్‌లో జరగగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకం సాధించారు.నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ బేస్ బాల్ పోటీలలో భారత్ తరపున పాల్గొని గురువారం జరిగిన ఫైనల్‌లో బంగారు పథకం సాధించాడు.ఈ సందర్భంగా వెంగళాపూర్ మాజీ సర్పంచ్ బలభక్తుల అనిత కిషన్ అభినందించారు.ఇంకా భవిష్యత్‌లో అత్యున్నత పతకాలు సాధిస్తూ భారతదేశానికి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

## నేడు బిబికె క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

మండలంలోని భీంరాజ్‌పల్లి గ్రామంలో భీంరాజ్‌పల్లి బొమ్మెన కుమార్ (బిబికె) క్రికెట్ టోర్నమెంట్ స్వర్గీయ కంది లక్ష్మి నర్సమ్మ నారాయణ బొమ్మెన వెంకమ్మ,బుచ్చయ్యల జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కుమార్ తెలిపారు.మండలంలోని బీంరాజ్‌పల్లితో పాటు ఆత్మకూర్,దమ్మన్నపేట,లక్ష్మిపూర్ గ్రామాలకు చెందిన యువతి,యువకులు భాగస్వాములను చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు తమ పేర్లు నమోదు చేసుకొని పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు.ఉదయం 9 గంటలకు క్రికెట్ టోర్నమెంట్‌లో బీంరాజ్‌పల్లి,లక్ష్మిపూర్ టీంలు క్రికెట్ ఆడనున్నారు.

జగిత్యాల వార్త

## సర్పంచ్,ఎంపిటిసి అప్రమత్తతో తప్పిన పెను ప్రమాదం

### తక్షణమే స్పందించిన ఎలక్ట్రిక్ అధికారులు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం నరసింహులపల్లి గ్రామంలో కరెంటు స్తంభం విరిగిన ఘటనలో తప్పిన పెను ప్రమాదం.వివరాల్లోకి వెళితే దారిలో వెళ్లే వరికోత యంత్రం తగలడంతో కరెంటు స్తంభం విరిగి ఒక ప్రక్కగా వంగి ప్రమాదకరంగా మారడంతో తక్షణమే స్పందించి విద్యుత్ అధికారులను అప్రమత్తం చేసిన ఎంపిటిసి నర్సంపల్లి సృజన సుశీన్,మాజీ సర్పంచ్ ప్రభాకర్ విద్యుత్ శాఖ ఎఈ లైన్‌మైన్,సతీష్,తక్షణం స్పందించి విద్యుత్ శాఖకు ఇన్ఫర్మేషన్ అందించి విద్యుత్ శాఖకు ఇన్పరేషన్ అందించి పూర్తి మరమ్మత్తులు జరిపించిన సర్పంచ్,ఎంపిటిసిలకు ప్రజలు దన్యవాదాలు తెలిపారు.

## నృసింహాలయంలో సహస్ర కలశాభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



నృసింహ నవరాత్రోత్స వాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం అర్చకులు,వేద పండి తులు స్వామి వారికి సహస్ర కలశాభిషేకాన్ని నిర్వహిం చారు. ఉదయం వేళలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం పురుష సూక్తం,శ్రీ సూక్తం, సహస్రనామార్చన,రుద్రాభిషేకం తదితర పూజ కార్యక్రమాలను చేపట్టారు.అలాగే పంచోపనిషత్‌లతో సహస్ర కలశాభిషేకం నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాసంలో విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వాల్మీకి ఆవాస అధ్యక్ష,కార్యదర్శులు జిడిగె పురుషోత్తం,నందేల్లి మదన్‌మోహన్‌రావులు తెలిపారు.తల్లిదండ్రులు లేకుండా లేదా ఒక్కరు మాత్రమే ఉన్నా పేద కుటుంబంలో పుట్టి,చదువు పట్ల ఆసక్తి ఉండి,చదువు అందుబాటులో లేని కుటుంబాలకు చెందిన విద్యార్థులు అర్హులు.పూర్వ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజన్న సిరిసిల్ల,పెద్దపల్లి,కరీంనగర్,జగిత్యాల జిల్లాల నుంచి 2వ తరగతి నుండి 6వ తరగతి వరకు ఆంగ్ల మాద్యమంలో విద్యార్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆవాసంలో సీట్ల కొరకు ఈనెల 31 తేదిలోగా వాల్మీకి ఆవాస కార్యాలయం జగిత్యాలలో ధరఖాస్తులు పూర్తిచేసి అందజేయాలన్నారు.అలాగే విద్యార్థి కుటుంబీకులు అనగా తల్లిదండ్రులు లేదా నానమ్మ అమ్మమ్మ వాళ్లు జగిత్యాల లోకల్‌గా ఉంటే అప్లై చేసుకోవడానికి అర్హులు కాదు.జూన్ 1 తేదిన విద్యార్థుల ఎంపిక చేస్తారని తెలిపారు.వివరాలకు కొరకు 9494431893,9989248893 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## విద్యుత్ అంతరాయం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం గొల్లపల్లి మండల కేంద్రంలో విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడానికి ఆదివారం ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నాం 12 గంటల వరకు పట్టణ,ఎక్స్‌ప్రెస్ ,ఫీడర్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ దివాకర్‌రావు తెలిపారు.

## దుర్గమ్మకు బోనాలు

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామ శివారులోని దుర్గమ్మకు బోనాలను శుక్రవారం సమర్పించారు. ఈసందర్భంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం వండి డప్పు చప్పుల్లతో ఊరేగిస్తూ తెల్లవారు జామున ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అలయ నిర్మాణులు శెట్టి భూమయ్య, మహేంధర్, మాజీ సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు, నాయకులు ముత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యలయం వద్ద ఉఫాధీ హామి కూలీల ధర్నా

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని అయిలాపూర్ గ్రామ ఉఫాధీ హామి కూలీలు కోరుట్ల తహసీల్ధార్ కార్యలయం వద్ద ధర్నా చేశారు. ఈమేరకు కుంట పూడికతీత పనులను చుట్టూ ప్రక్కల రైతులు అడ్డుకుంటున్నారంటు కుంట భూములకు హద్దులు ఏర్పాటు చేయాలని తహసీల్ధార్ కిషన్ కు విన్నపించారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి హద్దులు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలన్నారు.

## త్వరలో వడ్ల కొనుగోలు పూర్తి చేయాలి: ఎమ్మార్వో

ఇల్లంతకుంట, మే 17, ప్రభాతవార్త :



ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు అనంతారం ముస్కానిపేట వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు శుక్రవారం రోజున ఎమ్మార్వో జావేద్ అహ్మద్ వెళ్లి వడ్ల కొనుగోలు సరళిని పరిశీలించారు. వర్షాలు పడుతున్నందున ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వడ్ల కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని వడ్ల కొనుగోలు నిర్వాహకులను ఎమ్మార్వో ఆదేశించారు. ఆయా కేంద్రాలలో రైతులు వడ్ల కొనుగోలు ఆలస్యం అవుతున్న తీరును ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. అనంతారం వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ వడ్ల కొనుగోలు త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. సిరిసిల్ల లారీ అసోషియేషన్ ప్రెసిడెంట్‌తో ఎమ్మార్వో ఫోన్లో మాట్లాడుతూ లారీలను వెంటవెంటనే పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా అనంతారం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఐదు రోజులలో ధాన్యం విక్రయాలు పూర్తి చేయాలని ఆదేశించగా వారం రోజుల్లో పూర్తి చేస్తామని నిర్వాహకులు ఎంఆర్ఓకు తెలిపారు. ఎమ్మార్లో వెంట ఆర్ఐ షఫీ వీఆర్వో సింగారెడ్డి పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీపీ సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులపను శుక్రవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరి గోధూర్ గ్రామంలో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామానికి చెందిన కూన శృతి గోధూర్ ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవ తరగతి పరీక్షలో 9.8 జీపీఏ సాధించి మండల టాఫర్ నిలిచింది. మండల సెకండ్ టాఫర్‌గా నిలిచిన మోడల్ స్కూల్‌లో చదువుతున్న గొండ హరిణి కోజన్‌కొత్తూర్ 9.5, ఒద్దె నివేద 9.5 ఇబ్రహీంపట్నం గ్రామాలకు చెందిన వీరిని ఎంపీపీ జాజాల భీమేశ్వరి శాలువతో సన్మానించారు. ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, మాజీ సర్పంచులు గోధూరు మురళి, వేముల లింగారెడ్డి, ప్రభాకర్, నాయకులు జాజాల జగన్‌రావు, బి. రాజ గంగారాం, కూన రాజు తదితరులు పాల్గొన్నారు.

## తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన ఎంపీపీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరి సందర్శించారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి ఇట్టి ధాన్యాన్ని తొందరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. ఆమె వెంట నాయకులు జాజాల జగన్‌రావు ఉన్నారు.

## ఇప్పపెల్లిలో బడిబాట

కథలాపూర్, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇప్పపెల్లి గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆనందరావు, అంబారిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలుగూరి కిషన్‌రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణ్, ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, రాజు, చుక్కయ్య, సువర్ణ, సాయికృష్ణ, సీఆర్‌పీ కృష్ణ ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్, విఠ గండి మమత తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## కక్షిదారులకు చట్టాలపై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త



మండల న్యాయ విజ్ఞాన సేవా సంస్థ మెట్‌పల్లి ఆధ్వర్యంలో కోరుట్ల కోర్టు పరిధిలో కక్షిదారులకు చట్టాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ చట్టాలకు అందరికీ సమానమేనని, ఎలాంటి అన్యాయం జరిగినా కోర్టును ఆశ్రయించవచ్చన్నారు. న్యాయసంబంధ సమస్యలుంటే కోర్టులో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్‌రావు, కోశాధికారి చిలువేరి రాజశేఖర్, న్యాయవాదులు చాప కిశోర్, కొంపెల్లి సురేష్, భీమనాతి రఘు, అనసూద్దీన్, నరేందర్, గంగాధర్, పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## 93వ రోజుకు చేరిన ఉచిత అల్పాహారం

కోరుట్ల, ప్రభాతవార్త




లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమం శుక్రవారంతో 93వ రోజుకు చేరుకుంది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జీ వారు నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఉచిత అల్పాహారం పంపిణీ కొరకు ఈ రోజుల లయన్ గుంటుక మహేష్ సతీమణి లయన్ వందన జన్మదిన పురస్కరించుకొని కోరుట్లలోని సివిల్ హాస్పిటల్ ఆవరణలో అల్పాహార వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్ తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త లయన్ ఎంఏ.రవూఫ్ జన్మదిన సందర్భంగా రెండు రోజుల పాటూ ఉచిత అల్పాహారం పంపిణీ కొరకు తమవంతుగా ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గుంటుక మహేష్, కొత్త విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపిపిని పరామర్శించిన మాజీ మంత్రి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గొల్లపల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యంను పరామర్శించిన మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్. ఈ సందర్బంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, గొల్లపల్లి జెడ్పిటిసి గోస్కుల జలేంధర్, మల్యాల జెడ్పిటిసి కొండ పలకల రామ్మోహన్‌రావు, దర్మారం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డిలు ఉన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా వ్యవసాయాధికారి బత్తిని శ్రీనివాస్**



**చొప్పదండి ప్రభాతవార్త:** ఎరువుల దుకాణాలలో రైతులకు నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాశాఖాధికారి బత్తిని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని పలు విత్తనాల, ఎరువుల దుకాణాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లు నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టార్లు, విత్తనాల స్టాకు, ఎరువుల స్టాకు స్వయంగా తనికి చేశారు. కాలం చెల్లిన ఫెస్టిసైడ్స్ లను కాని ఇతర మందులను కాని రైతులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను, నాణ్యమైన ఎరువులను అందించాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించవద్దని అన్నారు. అన్నిరకాల ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** అకాల వర్షాలు రైతన్నలకు ఆందోళన కలిగిస్తూ తీవ్ర నష్టం చేస్తున్నాయి.గురువారం సాయంత్రం గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు వేసిన దాన్యం కుప్పలు వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి.మండల కేంద్రంతో పాటు మండలంలోని గుంజపడుగు,గంగాపూర్,చిల్వాకోడూర్ తదితర గ్రామాల్లో కురిసిన వర్షానికి వరి దాన్యం పూర్తిగా తడిశాయి.వరి ధాన్యం కుప్పలపై రైతులు టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచినప్పటికీ భారీ వర్షానికి వరి దాన్యపు కుప్పల చుట్టూ నీరు చేరి వరి దాన్యం పూర్తిగా తడిసింది.అంతే కాకుండా తూకం వేసిన వరి దాన్యం బస్తాలు సైతం వర్షానికి తడిసి ముద్దయ్యాయి.అకాల వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.తమకు భారీగా నష్టం వాటిల్లుతుందని,కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం కొనుగోల్లలో జాప్యం జరుగుతూ ఉండడమే కాకుండా అకాల వర్షాలతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తడిసిన వరిదాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

**- జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు**



**చందుర్తి, ప్రభాతవార్త:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ అధికారి (డిసిఓ) బుద్ధ నాయుడు అన్నారు. చందుర్తి, రుద్రంగి మండలాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలంలో ఇప్పటి వరకు 90వేల 553 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని అన్నారు. ఇందులో 78వేల 478 క్వింటాళ్ల ధాన్యాన్ని రైస్ మిల్కు తరలించడం జరిగిందని అన్నారు. లారీల కొరతతో ధాన్యం తరలింపులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో 202 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 15లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రైతులకు 210 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని అన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సహకార సంఘం సిఈవో ఎగ మామిడి గంగారెడ్డి పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించాలని పంచాయతీ ఎదుట నిరసన

**- మాజీ వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ కార్యాలయం ఎదుట బైఠాయింపు**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన బిల్లులు చెల్లించాలని కోరుతూ గంభీరావుపేట మండలం కొళ్లమద్ది గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ ఏనుగు కేశవ రావుతోపాటు వార్డు సభ్యులు కలిసి కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు కొళ్లమద్ది గ్రామానికి చాలా పనులు చేశానని, గత ఐదు సంవత్సరాల నుంచి తాను చేసిన పనులకు డబ్బులు ఇవ్వడం లేదని, తాను చేసిన పనులు గ్రామానికి 8లక్షల రూపాయలు అభివృద్ధి పనులను తన సొంత ఖర్చులతో చేయించినట్లు తెలిపారు. ఇంకుడు గుంతలకు మూడు లక్షల రూపాయలు, ఈజీఎస్ ద్వారా నూతన గ్రామ పంచాయతీ నిర్మించడానికి 20లక్షల రూపాయలు ఖర్చు అయినట్లు వివరించారు. రైతులకు పొలాలకు వెళ్లడానికి గ్రామంలో ట్రాక్టర్ యజమానులతో కలిసి రోడ్డు వేయించానని, వారికి కూడా ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని, ట్రాక్టర్ యజమానులు రోజు నా ఇంటి ముందు వచ్చి డబ్బులు ఇవ్వాలని కూర్చుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్లకు ఇచ్చే గౌరవ వేతనాలు కూడా రెండు సంవత్సరాల నుంచి ఇవ్వలేదని, ఇప్పటి వరకు జిల్లాలలో బిల్లులు రాక పది మంది సర్పంచ్లు ఆత్మ హత్యలు చేసుకున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించాలని కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి చుట్టూ తిరిగిన లాభం లేకుండా ఉందని వాపోయారు. ప్రభుత్వం నుంచి డబ్బులు రాగానే బిల్లులు చెల్లిస్తామని అధికారులు చెప్పున్నారని వివరించారు. గ్రామాభివృద్ధి ఖర్చు చేసిన డబ్బులు చెల్లించలేక వాటికి నెల నెల అయ్యే వడ్డీ కట్టలేక పలు అవస్థలు పడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి సర్పంచ్లకు రావాల్సిన బిల్లులను చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్తోపాటు మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 7లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జూన్ 7లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 7తో ముగుస్తుందని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర తెలిపారు. లాటరీ పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. జూన్ 11న లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడుతుందని, జూన్ 1, 2017వ తేదీ నుంచి 2019 మే 31వ తేదీ మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులని, ఒక కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత ఉంటుందని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం పెద్దపల్లి నందు ఫోన్ నెంబర్ 9010136407, 9908261045నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ను

# అభినందించిన ముఖ్యమంత్రి



**భీమారం,ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని భీమారం మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బూరం అరుణ్ హైదరాబాద్లోని దస్ పల్ల హోటల్లో గురువారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలవడం జరిగింది.జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్గౌడ్ వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లాలోని సోషల్ మీడియా సమావేశానికి హాజరైనట్లు తెలిపారు.సమావేశం అనంతరం జిల్లాలోని సోషల్ వారియర్స్ ముఖ్యమంత్రిని కలిసినట్లు చెప్పారు.సోషల్ మీడియా వారియర్స్ బాగా పనిచేశారని ఇక ముందు కూడా అదే ఉత్సాహంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు.

## రక్తపోటును నియంత్రించుకోవడంతో ఎక్కువ కాలం జీవించవచ్చు

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రక్తపోటును నియంత్రించుకోవడంతో ఎక్కువ కాలం జీవించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ప్రపంచ రక్త పోటు దినోత్సవం సందర్భంగా యుపిహెచ్సి పెద్దపల్లి కమాన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ 30 సంవత్సరాల వయస్సు దాటిన వాళ్లు అందరూ రక్త పోటు పరీక్షలను క్రమంగా చేయించుకోవాలని, రక్తపోటు నివారణ అయిన వారికి ఎన్సిడి కార్యక్రమంలో భాగంగా ఉచితంగా మందులను ప్రభుత్వం అందిస్తుందని, ఒకసారి రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయితే జీవితాంతం ఈ మందులను వాడుతూ రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు, ఆశా వర్కర్లు, తదితరులున్నారు.

## మే 24 నుంచి జూన్ 3 వరకు

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ 3 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 3196 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 2314 మొత్తం 5510 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు, జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, డిఈ టిఎస్ఎన్పిడిసిఎల్ రవి, సంబంధిత అధికారులున్నారు.

## యువత చేడు మార్గలను కాకుండా క్రీడలపై దృష్టి సారించాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

పోలీస్ శాఖ అధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరంలో పోలీస్ శాఖ సంబందించిన అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం 17 బెటాలియంలో వేసవి శిక్షణ విద్యార్థులకు



పోలీస్ శాఖకు సంబందించిన సాంకేతిక పరిజ్ఞానం అయిదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి చంద్రశేఖర్ మాట్లాడుతూ వివిధ మండలలోని పోలీస్ స్టేషన్ అధ్వర్యంలో వేసవి ఉచిత శిక్షణ శిబిరం విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు,యువత క్రీడలపై దృష్టి సారించి చేడు మార్గాల వైపు దారి మల్లకుండా ఉండేందుకు



ఎస్పి అఖిల్ మహాజన్ వేసవి ఉచిత శిక్షణ కార్యాక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సర్దాపూర్ బెటాలియంలో పోలీస్ విధులపై పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజి ఆయిదలు పోలీస్ సిబ్బంది తీసుకోనే శిక్షణ మెదలగు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## రైతుల భూముల నుంచి అక్రమంగా మట్టిని తోడివేత - తోడుతున్న మట్టిని అడ్డుకున్న రైతులు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

మండలంలోని కనుగుల గ్రామ శివారులోని గుండ్ల కుంటలో



వీణవంకలోని సల్లూ రు చెక్ డ్యాంకు ఫిబ్రవరిలో 50వేల క్యూబిక్ మీటర్లకు రాయల్టీతో మట్టిని తరలిం చారు. మళ్లీ గత మూడు రోజుల నుంచి అదే పర్మిషన్‌తో తమ పట్టా భూముల నుంచి సదరు కాంట్రాక్టర్ మట్టిని అక్రమంగా చెక్ డ్యాంకు తరలిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గుండ్లకుంటను ఆనుకొని ఉన్న రైతుల పట్టా భూములు సర్వే నెంబర్ 800 నుంచి 805లలో 5 ఎకరాలలో అక్రమంగా తమ పొలాల్లోకి చొరబడి మట్టిని అక్రమంగా, దౌర్జన్యంగా తోడేస్తూ చెక్ డ్యాంకు తరలిస్తుండగా, రైతులు అక్కడకు చేరుకొని మట్టిని తోడేస్తున్న వ్యక్తులతో మాట్లాడి పనులను నిలిపివేశారు. బాధిత రైతులు సంబంధిత అధికారులకు విషయాన్ని తెలపగా రైతుల పంట పొలాల్లో మట్టి తీసే అనుమతులు ఎవరికి ఇవ్వలేదని అధికారులు తెలిపారని రైతులు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతుల పంట పొలాల్లో నుంచి అక్రమంగా మట్టిని తోడేస్తూ సల్లూరు చెక్ డ్యాంకు తరలించడాన్ని నిలిపివేసి రైతుల పంట పొలాలను కాపాడాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**



గంభీరావుపేట మండలం నర్మల గ్రామానికి చెందినన కర్రోల్ల రాజు (40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ ఎస్.రమాకాంత్ తెలిపారు. మృతుని తల్లి కర్రోల్ల ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలను ఇలా ఉన్నాయి. కర్రోల్ల రాజు శుక్రవారం మధ్యాహ్నం తన బైక్‌పై ఇంటి నుంచి పని నిమిత్తం బయటకు వెళ్లాడని, గొల్లపల్లి గ్రామంలో రాత్రి 8గంటల ప్రాంతంలో పండుల తీసుకొని తిరిగి బండిపై ఇంటికి వస్తున్న క్రమంలో మార్గం మధ్యలో గల కొరట్లపేట గ్రామ శివారులో గల ఎల్లమ్మ దేవాలయం వద్ద గల రోడ్డు మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకొని ఢీకొట్టి పక్కనే ఉన్న పొలంలో పడిపోయాడని, బలమైన గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడని, దీన్ని మరుసటి రోజు శుక్రవారం ఉదయం గమనించిన గ్రామస్తులు తెలియజేశారని, తన కొడుకు మరణంపై ఎలాంటి అనుమానం లేదని తల్లి ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న ముస్తాబాద్ మండల కన్వీనర్



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా బృందం సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సోషల్ మీడియా సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం మధుకర్‌తో కలిసి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భాను చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల ప్రభుత్వ పాలనలో ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలకు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపిలు ప్రభుత్వంపై చేసే అబద్ధపు ప్రచారాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని, పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సోషల్ మీడియాలో ప్రజలకు మరింత చేరువగా ఉండాలని సూచించారు. సమావేశం నిర్వహణకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం మధుకర్, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భాను చందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## బియ్యం వితరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



పట్టణంలోని వెంకంపేట్ చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పుల్లయ్యగారి స్వప్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు పరమర్శించి కుటుంబానికి 50 బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్, నర్సయ్య, మల్లేశం, లక్ష్మీరాజం, శంకర్, దేవదాస్, శ్రీధర్, దేవయ్య, మల్లేశం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**

మండలంలో ఉరుములు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎస్.రమాకాంత్ సూచించారు. వర్షం పడుతున్న సమయంలో ఎవరూ కూడా చెట్ల కింద‌కు, బయటకు వెళ్లవద్దని, చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ఆకస్మాత్తుగా పిడుగులు పడటంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని, వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరూ కూడా బయటకు వెళ్లవద్దని, ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీద పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేగాక వర్షాల దృష్ట్యా వాగులు, చెరువులు, కుంటలు నిండుకుండలా ఉంటాయని, చెరువులు, కుంటల వద్దకు పిల్లలు, యువత ఎవరూ వెళ్లవద్దని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

మండలంలో ఉరుములు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ సూచించారు. వర్షం పడుతున్న సమయంలో ఎవరూ కూడా చెట్ల కింద‌కు, బయటకు వెళ్లవద్దని, చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ఆకస్మాత్తుగా పిడుగులు పడటంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరూ కూడా బయటకు వెళ్లవద్దని, ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీద పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేగాక వర్షాల దృష్ట్యా వాగులు, చెరువులు, కుంటలు నిండుకుండలా ఉంటాయని, చెరువులు, కుంటల వద్దకు పిల్లలు, యువత ఎవరూ వెళ్లవద్దని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## ఉరుములు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రుద్రంగి, మే 17, ప్రభాతవార్త :**



ఉరుములు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా చెట్ల కిందకు, బయటకు వెళ్లవద్దని చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. నిన్నటి రోజున అకస్మాత్తుగా పిడుగులు పడడంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని, వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరు కూడా బయటకు వెళ్లవద్దని ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీదపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాక వర్షాల దృష్ట్యా వాగులు, చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉంటాయి కావున చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు, యువత ఎవరూ వెళ్ళొద్దన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసంకు డయల్ 100 సమాచారం ఇవ్వాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ కోరారు.

## యువకులకు లైసెన్స్ మేళా

రుద్రంగి మండల యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. ఇంతకుముందు రుద్రంగి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన లైసెన్స్ మేళా కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో లర్నింగ్ లైసెన్స్ పొందిన యువకులు, రెండవ పరీక్ష అనగా డ్రైవింగ్ టెస్ట్ కొరకు ఆన్లైన్లో అప్లై స్లాట్ బుకింగ్ చేసుకొనుటకు 18-05-2024 రోజున ఉదయం 9.00 గంటలకు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, ఇట్టి అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బిల్లు హైక్వాలిటీనాణ్యత లోక్వాలిటీ

**గాలి దుమారానికి ఎగిరి పోయిన స్మశాన వాటిక పైకప్పు**

**ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కాదా ?**

**ఇప్పటికే రెండు సార్లు గాలికి ఎగిరిపోయిన వాటిక రేకులు**

*చిగురుమామిడి, ప్రభాతవార్త*




చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలోగల స్మశానవాటిక పైకప్పుగా వేసిన రేకులు గురువారం రోజున సాయంత్రం సమయంలో కురిసిన వర్షం, గాలి దుమారానికి ఎగిరిపోయాయి. గతంలో ఇదే స్మశాన వాటిక రెండు సార్లు కూడా గాలి దుమారానికి రేకులు ఎగిరిపోయాయి. ప్రభుత్వం లక్షలాది రూపాయలతో ప్రజా సౌకర్యార్థం నిర్మించిన స్మశానవాటికలకు తగినంత డబ్బు మంజూరి చేసి నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మించాలని నిబంధనలు జారీ చేసినప్పటికి పర్యవేక్షించాల్సిన అధికారులు, తనిఖీ చేయవల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం వెరసి గాలి దుమారాలకు కూలిపోవడం లేదా గాలికి రేకులు ఎగిరిపోవడం జరుగుతుంది. పని పూర్తి కాకముందే అధికారులతో కుమ్మక్కై ఎంబీ రికార్డు చేయించుకొని బిల్లు మాత్రం హైక్వాలిటీ తీసుకొని, నాణ్యత మాత్రం లోక్వాలిటీ పెట్టి ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన స్మశాన వాటికలను చూసి జనాలు నవ్వే పరిస్థితి తెచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రభుత్వం నుండి నిర్మాణానికి సంబంధించిన డబ్బు మంజూరి సక్రమంగా జారీ అయినప్పటికి ఆచరణలో మాత్రం కక్కుర్తి పడి ప్రభుత్వానికి చెడు పేరు తీసుకురావటానికి కారణాలే ఈ ప్రజావసరాల స్మశాన వాటికలు. అక్షరాల లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన చిన్న ముల్కనూర్ స్మశాన వాటికను చూస్తే ప్రజాధనం ఎంత మేరకు లూటీ చేశారో తెలుస్తుంది. ఇప్పటికైనా ఈ స్మశాన వాటికల నిర్మాణాలు, నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో కనీస నిబంధనలు పాటించారా ? అనే ప్రశ్నకు సమాధానం ఎవరు చెబుతారని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ కూలి పోయిన, గాలికి ఎగిరి పోయిన రేకులను తిరిగి ఎవరు మరామ్మత్తు చేస్తారు ? నిధులు ఎవరిస్తారో దీనిపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని చిన్న ముల్కనూర్ గ్రామస్థులు కోరుతున్నారు.

# విశ్వబ్రాహ్మణుల ఆత్మహత్యలు బాధాకరం

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ శ్రీగద్దె నరహరి**

*మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:*



విశ్వబ్రాహ్మణుల ఆత్మహత్యలు బాధకారమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ శ్రీగద్దె నరహరి అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ విశ్వబ్రాహ్మణులు చేతి వృత్తుల ఆదరణ కరువై ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్నారని అన్నారు. విశ్వబ్రాహ్మణులకు సంబంధించిన ఆర్థిక సమస్యలను వివరించి అన్ని కులాలకు కార్పోరేషన్లు ప్రకటించే విధంగానే విశ్వబ్రాహ్మణులకు కూడా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుట్ల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గత సీఎం బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కార్పోరేషన్ ప్రకటించి విశ్వబ్రాహ్మణులను గాలికి వదిలేశారన్నారు. విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారికి జీవనోపాధి కల్పించాలని జువ్వాడి నర్సింగరావు సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎవ్వరు ఆధైర్యపడవద్దని ఆత్మహత్య లాంటివి చేసుకోవద్దని ముఖ్య మంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న టు వంటి దివంగత జువ్వాడి రత్నాకర్‌రావు అభివృద్ధి హయంలో మాదిరిగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున జువ్వాడి నర్సింగరావు అన్ని సమస్యలను పరిరక్షిస్తారని అన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న గూడూరు గుడి

**రేపటి నుండి 25 వరకు వేడుకలు**

**23న స్వామి వారి కళ్యాణోత్సవం**

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*



గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి వారం రోజుల పాటు స్వామివారి అధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవాలు నిర్వహించడం వందల సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. ఇందు లో భాగంగా ఈ సంవత్సరం కూడా ఈనెల 19 నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ అవసరమైన ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించే లక్ష్యంతో ఆలయ కమిటీ పట్టణవాసులందరినీ ఈ వేడుకల్లో భాగస్వాములను చేసేందుకు తీర్మానించింది. ఆర్థిక పరమైన వనరుల కొరకు విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టింది. ఈనెల 19 నుండి మూడు రోజుల పాటు అధ్యయనోత్సవాలు నిర్వహిస్తారు. 21న పరమ పదోత్సవంతో ఈ వేడుకలు ముగించిన తర్వాత ఈనెల 22 నుండి ఆలయ ప్రాంగణంలో ధ్వజారోహణం, గరుడ ముద్ద వేడుకలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఈనెల 23న వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజు రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. 24న హనుమాన్ భక్త మండల ఆధ్వర్యంలో పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించేందుకు నిర్ణయించారు. అదే రోజు సాయంత్రం బండ్లు తిరుగుడు వేడుక నిర్వహిస్తారు. ఈనెల 25న తెల్లవారుజామున దోపుసేవ, ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో దేవతలకు వసంతోత్సవ వేడుక నిర్వహించిన అనంతరం స్థానిక పాకాల వాగులో స్వామి వారికి చక్రతీర్థం నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి శ్రీపుష్పయాగం, ద్వాదశ వాహన సేవలతో బ్రహ్మోత్సవాలకు ముగింపు పలుకనున్నారు. కాగా వారం రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, స్వామి వారి సేవ కొరకు కానుకల సమర్పించాలని ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌లు కోరారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరద రాజాచార్యులు, అర్చకుడు వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో పూజారుల బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు.

# హుజూరాబాద్ వార్త

## రేషన్ షాప్ ఏర్పాటుకు వినతి

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*



మెట్‌పల్లి మండలంలోని రామచంద్రం పేటలో ప్రభుత్వ రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని తహశీల్దార్ శేఖర్‌కు గ్రామస్థులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండలం వెల్లుల్ల అనుబంధ గ్రామం రాంచంద్రంపేటలో గ్రామ వాసులకు రేషన్ షాప్ దుకాణం అందుబాటులో లేక ఇబ్బందిగా ఉందని, వృద్ధులు, మహిళలకు గ్రామ ప్రజలకు వెల్లుల్ల గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరము నుండి వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని, గ్రామ ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని తక్షణమే నూతనంగా రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని గ్రామ యూత్ యువకులు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మునుగురి రాజశేఖర్, రెబ్బస్ రంజిత్, లింగంపల్లి అనిల్, బాణాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో పశువులు మృతి

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

మేతకై వెళ్లిన పశువులు కింద తెగిపడి ఉన్న విద్యుత్ వైర్‌ను తాకి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని మదనాపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన గోశాలకు చెందిన పశువులను కాపరి రోజులాగే గ్రామంలో స్మశానవాటిక సమీపంలో మేతకై తరలించాడు. వీటిలో ఓ ఎద్దు, గేదె ఆ ప్రాంతంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్ (కండక్టర్)ను తాకడంతో అవి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గోశాలకు చెందిన సుమారు 25 పశువులు మేతకై తరలించగా ఈ సంఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన కాపరి మిగతా పశువులను ఆ ప్రాంతం నుండి దూరంగా పంపించడంతో మిగతా పశువులు ఈ ప్రమాదం నుండి బయటపడ్డాయని గ్రామస్తులు తెలిపారు.

## కలకత్తతండాలో విశాదం

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

రైలు ప్రమాదంలో గూడూరు శివారులోని కలకత్తతండాకు చెందిన వాంకుడోతు విక్రం (17) అనే యువకుడు మృతి చెందిన సంఘటన ఆ తండాలో విశాదం నింపింది. తండాకు చెందిన వాంకుడోతు దేవేందర్, నీల దంపతుల కుమారుడు విక్రం ఈనెల 16 రాత్రి ఖమ్మం జిల్లా మధిర రైల్వే స్టేషన్‌లో రైలు దిగబోయి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సకై తరలిస్తుండగా మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన విక్రంను తొలుత ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విశమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. ఖమ్మంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విక్రం జెఇఇ మెయిన్స్ పరీక్షల గురించి హైదరాబాద్ వెళ్లి తిరిగి ఖమ్మం వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తండావాసులు తెలిపారు. జీవనోపాధి కొరకు దేవేందర్ దంపతులు గత కొంతకాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. కాగా పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని శుక్రవారం రాత్రి తండాకు తరలించారు. విక్రం మృతితో తండావాసులు కన్నీటి పర్యంతమయ్యారు.

# అన్ని దానాలలోకి అన్నదానం గొప్పది

### - అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు డాక్టర్ రాజ్ కిరణ్





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆకలి అన్న వారికి పట్టెడన్నం పెట్టించడం మనందరి బాధ్యతని, అన్ని దానాలలోకి అన్నదానం గొప్పదని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు డాక్టర్ రాజ్ కిరణ్ అన్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ మంచిర్యాల జిల్లా సభ్యులు డాక్టర్ రాజ్‌కిరణ్ ఆధ్వర్యంలో పెరుగు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా సమీపంలో గల ప్రభుత్వ ఆసుపత్రి ముందు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ మంచిర్యాల జిల్లా సభ్యులు డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో నెల రోజుల నుంచి పెరుగు అన్న వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎవరూ ఆకలితో అలమటించవద్దనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని గత నెల రోజుల నుంచి దిగ్విజయంగా కొనసాగిస్తున్నట్లు, పేదలకు ఎంతో మందికి ఈ కార్యక్రమం ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ కార్యక్రమాన్ని ఇలానే కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత



పెద్దపల్లి, ప్రభాతవార్త.

మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిట్రసీ సేరు సంధ్య అన్నారు. మహిళా సాధికారత కేంద్రం వారి సమక్షంలో జిల్లా కేంద్రంలో వివేక నంద ఇన్స్టిట్యూషన్ ఆఫ్ కంప్యూటర్స్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులకు మహిళా సాధికారత అవగాహన సదస్సు ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళ్యా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, మహిళా సాధికారత సాధించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని, మహిళా చట్టాలు, అదేవిధంగా మహిళలపైన జరుగుతున్న అన్యాయాలు, బాలికల చదువు, మహిళా సాధికారత పెంపొందించే అంశంపై వివరించారు. ఆర్థిక అక్షరాస్యతతోనే చైతన్యం కలుగుతుందని, వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెట్, పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాలను అర్థం చేసుకొని, సమం ్ధవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, వివిధ రకాల లోన్స్, అగ్రికల్చర్ లోన్స్ గురించి తెలియజేస్తూ వివరించారు. బాలికల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. సఖి సేవలు, అంగన్‌శాడీ సేవలు, చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్, సీనియర్ సిటిజన్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాప కులు శ్రీగన్నబోయిన నరసింహం, ట్రైనర్ పులి శ్రీకాంత్, ల్యాబ్ ఇన్‌ఛార్జి పి.వెన్నెల, మహిళలు, సిబ్బంది తదితరులున్నారు.

## అమ్మాయిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




గోదావరిఖని, ప్రభాతవార్త.

అమ్మాయిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారంజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్టీపీసీలోని కాకతీయ పంక్షన్ హాల్‌లో గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వర్క్‌షాప్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీపీసీ సంస్థ రామగుండంఓల ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భూసేకరణ అంశంలో తన నాన్న సైతం విధులు నిర్వహించారని తెలుపుతూ ఎన్టీపీసీ సంస్థలో తనకు ఉన్న అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. మన దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ వృద్ధిలోకి రావాలని, మన సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు బయటకు రాకుండా, వర్క్‌ఫోర్స్‌లో భాగంగా కాకుండా మనం అభివృద్ధి చెందడం సాధ్యం కాదని అన్నారు. అమ్మాయిలు సాధికారత కోసం కృషి చేయడం వల్ల సమాజంలో గొప్ప మార్పులు వచ్చి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇంటిలో మనం అన్ని అంశాల్లో అబ్బాయిలను, అమ్మాయిలను ఒకే రీతిలో చూడటం ప్రారంభించాలని, బాలికలను కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం చేయవద్దని, మగవారితో సమానంగా వారికి క్రీడలు, సైన్యం మొదలగు రంగాల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదారి రంజన్ పాండు మాట్లాడుతూ గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వర్క్‌షాప్‌ను 2018లో సిఎండి ఎన్టీపీసీ దివ్యాంచల్‌లో ప్రారంభించారని, దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 7400 మంది బాలికలకు జెమ్ కార్యక్రమం కింద శిక్షణ అందించామని అన్నారు. అనంతరం జెమ్‌కార్యక్రమంలో శిక్షణ పొందిన బాలికలకు మెమోంటో, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. అంతకు ముందు కార్యక్రమంలో బాలికలు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులున్నారు.

## ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం ఈదులాపూర్ గ్రామ సమీపంలో శుక్రవారం ఆటో అదుపుతప్పి మట్టేల వాగులో బోల్తా పడి ఆటో డ్రైవర్ చెలగాని రాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు. ఆటో డ్రైవర్ రాజు,కూరగాయల కిరాయికి ఈదులాపూర్ లో జరిగే వారసంతకు కిరాయి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు ఎస్సై తెలిపారు. మృతిని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునికి సన్మానం



గోదావరిఖని, ప్రభాతవార్త.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుగా నియమితులైన వడ్డెపల్లి రాంచందర్‌ను ఐపిఎఫ్ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఎన్టీపీసీ పిటిసిఎస్ జ్యోతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిఎఫ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎం.ప్రకాష్, మాజీ ప్రధాన కార్యదర్శి పాస్టర్ జి.థామస్, మాజీ సంయుక్త కార్యదర్శి పాస్టర్ పి.ఇశ్రాయేలు, మాజీ కార్యనిర్వహాక సభ్యులు పాస్టర్ ఎపి నెల్సన్, పాస్టర్లు కె.స్వామిదాస్, ఎ.ఎలీషా తదితరులున్నారు.

## స్నేహితుని కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహితుడు ఆర్ల పోచమల్లు రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ కొప్పుల ఈశ్వర్ ఆర్ల పోచమల్లు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులున్నారు.

## గాలి దుమారంతో నేల మట్టమైన రేకుల షెడ్డు

ఎలిగేడు,ప్రభాతవార్త :



గురువారం సాయంత్రం గాలి దుమారంతో వచ్చిన వర్షానికి ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన దొమ్మటి లక్ష్మికి చెందిన రేకుల షెడ్డు గాలికి రేకులు పగిలి నేలమట్టమయ్యాయి. రేకులు బెడ్ మీద పడడంతో బెడ్ విరిగిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుచుకున్నారు.